# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 17 | జూన్ | 2025 ◆ పేజీలు : 5








## లాభసాటి పంటల సాగుపై...

# రైతులు దృష్టి సారించాలి

## - సీఎం రేవంత్ రెడ్డి

- సంవత్సరన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం
- నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ
- రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు.నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల

మిగతా 2 లో...

## నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడుతూ ఎక్కడెక్కడ నుంచి వచ్చారు.ఏ సమస్య గురించి వచ్చారనేది మాట్లాడి అడిగి తెలుసుకొని సమస్యను అధికారులకు వివరించి అట్టి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 15 డివిజన్ నుంచి గుంటూరు అజిత వెలుగుమట్లలో తమ ఫ్లాట్ కి ఆనుకొని నిర్మాణం జరుగుతున్నటువంటి వ్యక్తి తమ ఫ్లాట్ లోకి అని అక్రమ నిర్మాణం చేపడుతున్నారని కంప్లైంట్ ఇవ్వగా సమస్యను ఏమిటో చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.32 వ డివిజన్ నుంచి దేవరశెట్టి అశోక్ అనేది దరఖాస్తుదారుడు ఇల్లు కొనుగోలు చేశాం ఇంటి పన్ను మా పేరు మీదకు వస్తుంది కానీ పంపు పన్ను నా పేరు మీదకు మారలేదని అర్జీ ఇవ్వగా ఆ కంప్లైంట్ పరిశీలించాలని ఆర్ఓ అందజేశారు.27 డివిజన్ రామచంద్ర నగర్ రోడ్ నెంబర్ 10 నుంచి

మిగతా 2 లో...

- పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఏడు రోజుల్లో పూర్తి
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బఫర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు సేకరణ
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి
- ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు



2 లో...

## అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని,వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

(మొదటి పేజీ తరువాయి...)

గోపాలరావు అనే అర్జీదారుడు తమ ఇంటి మా రోడ్డు రోడ్డు మొత్తానికి వాటర్ కనెక్షన్ లేదు తాగునీటి కోసం వాటర్ కనెక్షన్ ఇవ్వాలని అర్జీ ఇవ్వగా ఇ ఇ కి అందజేసి ఆ సమస్య ఏంటో చూసి పరిష్కరించాలని అన్నారు.3 డివిజన్ చిత్తూరు నరసింహారావు అనే దరఖాస్తుదారుడు తమ ఇంటి వద్ద చెరుకు రసం బండి వారు చెరుకు రసం పిప్పి తమ పక్కన ఉన్న ప్లాట్లో వేస్తున్నారు దానివల్ల మాకు ఇబ్బంది కలుగుతుందని అర్జీ ఇవ్వగా సానిటరీ సూపర్వైజర్ ని పరిశీలించి చెరుకు బండి మీద యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి: సీఎం

(మొదటి పేజీ తరువాయి...)

బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు.రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు ఖర్చు తప్పుతుందని, భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు.అ సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాకు సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1119 కోట్లు, రైతు భీమా క్రింద 2181 కోట్ల రూపాయలు, 200 కోట్లకు పైగా పంట నష్ట పరిహారం, 16 వేల 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7 వేల 625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు.ఉచిత విద్యుత్తు, నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.నేలకొండపల్లి రైతు వేదిక నుంచి రైతు ఎం. రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఇంటరాక్ట్ అయ్యారు.రైతు నేస్తం కార్యక్రమం లో జరిగిన 57 ఎపిసోడ్స్ మిస్ కాకుండా హాజరయ్యానని అన్నారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాస్త్రవేత్తల ద్వారా అందించే విజ్ఞానం రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బాగుందని తమిళనాడు బృందం కూడా వచ్చి స్టడీ చేసి వెళ్లిందని అన్నారు.ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లాలో ఉన్నారని, రైతులు మంచి లాభసాటి పంటలు పండించాలని తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో బదిలీ చేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.వీడియో సమావేశం అనంతరం రైతు వేదికలో హాజరైన రైతులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి డబ్బులతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని అన్నారు. ఆదర్శ రైతులచే రైతు వేదికలలో వారి అనుభవాలు పంచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చెందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చెందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ కమీటిలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్ధిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, ప్రోసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్ధిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్ధిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 500 పైగా గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహారావు, ఎల్. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోదే పద్ధతి సాగుపై రైతులు ముగ్గు చూపు

- పత్తి సాగు వైపు రైతుల చూపు
- బోధే పద్ధతి ఖర్చు తగ్గించుకునేందుకే
- ఖర్చు తగ్గడమే కాక అధిక దిగుబడి
- సంప్రదాయ విధానంలో నష్టాలతో పత్తి రైతుల అనాసక్తికొత్త విధానంతో



**రఘునాథపాలెం, ప్రజా జ్యోతి :** వాణిజ్య పంటల్లో ప్రధానమైన పత్తి సాగు చేస్తున్న రైతులు చీడపీడలు, అకాల వర్షాలతో నష్టపోతున్నారు. ఇక పంట చేతికి వచ్చాక ఆశించిన స్థాయి లో గిట్టుబాటు ధర లభిం చక మరింత భారం పడుతోంది. ఈ నేపథ్యాన రైతు లు పెట్టుబడి ఖర్చు తగ్గించుకునేలా కొత్త విధా నాలపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో భాగం గానే జిల్లాలోని పలు ప్రాంతాల రైతులు బోదె పద్ధతి(ఎత్తు మడులు) అవలంబిస్తున్నారు. రఘునాథపాలెం మండలం గ్రామాల లో ఈ విధా నంలో రైతులు పత్తి సాగుగత సంవత్సరం బోదె పద్ధతిలో సాగు చేసిన రైతు లకు పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాక అధిక దిగుబడులు వచ్చాయి. దీంతో ఈసారి పెద్ద సంఖ్యలో రైతు లు ఆసక్తి కనబరుస్తున్నారు. సాధారణంగా పత్తి సాగులో భూమి ఒకే రీతిలో ఉండడంతో ఆరకలతో పాట్లు చేయడం, కూలీలతో కలుపు తీయించడం వంటి పనులకు ఖర్చు ఎక్కువవుతోంది. ఎకరానికి ట్రాక్టర్ బోధ ఖర్చు 1800నుంచి 2000,వరకు ఖర్చు అవుతుంది, బోధలతో ఖర్చు తగ్గించుకునే అవకాశం కొంతవరకైనా ఉంటుంది,అంతేకాక అధిక వర్షాలతో చేన్లలో నీరు నిలిచి పంట దెబ్బ తింటోంది. అదే బోదె పద్ధతిలోనైతే ఎత్తు మడులు ఉండడంతో నీరు నిలవదని. పత్తి తీసేటప్పుడు వీలుగా సులువుగా ఉంటుంది. అంతర్జాతీయంగా ఎగుమతులు తగ్గడంతో మిర్చిపంటకు ఆశించిన ధర రాకపోవడంతో రైతుల ప్రతికూల పరిస్థితుల్లో సాగు చేసినా ఆశించిన దిగుబడి రాకపోవడంతో . ఈ ఏడాది పత్తి సాగుపై ఆసక్తి చూపుతున్న రైతులు. పత్తి సాగు పై ఎక్కువగా ముగ్గు చూపు వైపు చూపుతున్నారు.పత్తి విత్తనాలు వేస్తున్న ఆశించని మేర ప్రస్తుతం వర్షాలు కురవడం లేదు. ముందుగా నాటిన విత్తనాలు ఇప్పటికే తక్కువే మొలకెత్తాయి. అడపాదడపా వానలు పడితే విత్తనాలు మొలకెత్తుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ తోనే నిరుపేదలు అభివృద్ధి.. ఏఎంసి దోమా



**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ పార్టీ తోనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు అన్నారు. సోమవారం 13వ వార్డు, జవహర్ నగర్ లో ఇటీవల శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో నిరుపేదలకు లబ్ధి చెందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలోపే ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందిస్తున్నారని, నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. జవహర్ నగర్ లో ఇటీవల కరెంటు లేక త్రాగునీటికి ఇబ్బంది పడుతూ ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లగా జవహర్ నగర్ ని పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాలనీవాసులు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు, ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన

- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యా ర్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు



అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థు లకు చిన్న వయస్సులోనే నేర్పించడం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ మరి యు బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు.అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆనంతరం నగరం లోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగా హన కల్పించారు.ఇటీవల కాలంలో యువత నడుస్తున్నప్పుడు లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ.. తరచుగా పరధ్యానంలో ఉంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. హెల్మెట్లు, సీట్ బెల్టుల వంటి భద్రతా సామగ్రి వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు,ఎస్సై రవి,రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమాలు

- గర్భిణీ స్త్రీలతో ప్రత్యేక సమావేశం
- ప్రీస్కూల్ పట్ల అవగాహన





**కారేపల్లి, జూన్16,ప్రజా జ్యోతి:** అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలోని రామాలయంలో మాణిక్యారం అంగన్వాడి కేంద్రం ఒకటి, రెండు,కొత్తూరు మాణిక్యారం,ఎర్రబోడు ఒకటవ,రెండవ అంగన్వాడి కేంద్రాల్లో,పోలంపల్లి కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీంతోపాటు ఐదు సంవత్సరాలు నిండిన నలుగురు విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ చేసారు.ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ..తల్లులకు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రానికి పంపించడంపై ఆవశ్యకతను వివరించారు.అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో పిల్లలకి చదువు నేర్పిస్తారని,ఇంగ్లీషు ,తెలుగు అక్షరాలు,అంకెలు నేర్పిస్తూ..పిల్లలచే వర్క్ బుక్ కూడా రాయిస్తారన్నారు.పిల్లలకి అంగన్వాడీ కేంద్రంలో మంచి పోషక విలువలు కలిగిన పోషకాహారం,ప్రతిరోజు రోజు గుడ్డు,పప్పు, ఆకుకూరలతో పౌష్టికాహారం అందజేస్తారని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించే పిల్లల తల్లిదండ్రులకు ప్రోత్సాహక బహుమతులను సైతం అందజేస్తామన్నారు.గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని సంతులిత ఆహారాన్ని అందజేయటం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను పంపి,తద్వారా పిల్లల ఉన్నత చదువులకై ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ. గీత బాయి,హెచ్.ఎం.డి.రమేష్, సూపర్వైజర్ మాలతి,సంధ్య, కల్పన అంగన్వాడి టీచర్స్ అనంతలక్ష్మి,బి.వసంత,ఏ.సరిత,ఎం. కృష్ణకుమారి, ఉమాదేవి, ఏ.ఉమాదేవి,పి.కృష్ణవేణి, కార్యదర్శి రవికుమార్, ఏఎన్ఎం జయమ్మ, అంగన్వాడి ఆయాలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 28లోగా దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, మధిర, వైరా ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత పరిచి, కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 28 లోగా అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు

- మహా అన్నదాన కార్యక్రమం



**కారేపల్లి, జూన్16, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ ఆధ్వర్యంలో పూజారి మల్లికార్జున శర్మ ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాలు, కుంకుమ, పసుపు, గంధం,పాలు, రసాలతో అభిషేకాలు నిర్వహించి అర్చనలుచేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, దీక్ష ధారణ, అభిషేకం, కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణం, హోమం అనంతరం తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తజనులకుమహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో ఎమ్మార్వో ఎస్ .సంపత్ కుమార్ , మాజీ ఎంపీపీ పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతరావు , జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు సురేంద్ర మనీయార్ ,ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, సభ్యులు తురక రాంబాబు, పాసిని నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, చింతల సందీప్, పోతు రాములు, పేర్ని వెంకటేశ్వర్లు, కుమ్మరి సత్యం, తురక కోటేశ్వరరావు, బోళ్ల కొమరయ్య, బత్తుల నాగేశ్వరరావు, రావూరి యాకయ్య ,భక్త మండలి, మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- మండల అధికారులు




**కారేపల్లి, జూన్ 16,ప్రజా జ్యోతి:** రైతుల అభివృద్ధి వారి ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం అందిస్తున్నరైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్ ,ఎంపీడీవో జి. సురేందర్, వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ లు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రొట్టెమాకురేవు, అప్పెగూడెం, మాణిక్యారం రైతు వేదికల వద్ద సోమవారం సాయంకాలం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రొట్టెమాకురే వద్ద మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్అప్పాయిగూడెం లో ఎమ్మార్వో సంపత్ కుమార్ మాణిక్యారంలో ఎంపీడీవో జి సురేందర్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. రైతు పండించిన సన్నధాన్యానికి రూ.5వందల బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పటిష్టవంతంగా మున్నూరు కాపు సంస్థాగత ఎన్నికలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని ఆర్.జె.సి కృష్ణ నివాసంలో మూడో పట్టణ మున్నూరు కాపుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో త్రీ టౌన్ పట్టణమునకు చెందిన 13 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. వీరికి రాష్ట్ర అధ్యక్షుడుని ఎన్నుకునే అవకాశం కలదు. దీనిలో భాగంగా 3 టౌన్ ప్రాంతంలోని మున్నూరు కాపు ప్రముఖులు ఆర్.జె.సి కృష్ణ, కొత్త సీతారాములు, మెంతుల శ్రీశైలం, తాలూరు హనుమంతరావు, కనకం జనార్దన్, గీత వెంకన్న, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, కనకం భద్రయ్య, సముద్రాల శ్రీను, జంగిలి రమణ, ఎస్వి రమణ,కుమ్మరికుంట్ల వెంకట రమణ, మూలగుండ్ల శ్రీహరి, గుండాల అప్పారావు, కిషన్ మొదలగు వారు హాజరైనారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో మున్నూరు కాపులు ఖమ్మం జిల్లాలో శక్తివంతంగా తయారు కావాలని దానిలో భాగంగా డివిజన్ నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కమిటీలను తయారు చేసుకోవాలని ప్రత్యేకంగా స్థానిక సంస్థల్లో అత్యధికంగా గెలుచుకొని మున్నూరు కాపుల శక్తిని తెలియజేయాలని నిర్ణయించుకున్నారు.17వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: పగడాల మోహన్ రావు, సెక్రటరి: సుంకర పుల్లారావు,27వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మూగల శ్రీనివాస్, సెక్రటరి: ముత్యం రామకృష్ణ,26వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: దేవరపల్లి ప్రసాద్, సెక్రటరి: సముద్రాల శ్రీను,29వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మొగిలిసెట్టి అశోక్, సెక్రటరి: దేవరపల్లి సాయి ప్రసాద్30వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: నూనె నందు, సెక్రటరి: అరవపల్లి వేణుగోపాల్,31వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: యర్రా మల్లిఖార్జున్, సెక్రటరి: ఆవుల శ్రీను,32వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కుమ్మరికుంట్ల సత్యనారాయణ, సెక్రటరి రాగవరపు ప్రసాద్33వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మార్తా నరసింహారావు, సెక్రటరి: అల్లం వీరభద్రం 34వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కోయల వీరభద్రం, సెక్రటరి: తోట రంగారావు35వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మలిసెట్టి నగేష్, సెక్రటరీ: వెన్నా పందు 36వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వెనిగెల్ల బాస్కర్, సెక్రటరి: బండి వెంకటేశ్వర్లు 46వ డివిజన్ నుండి ప్రెసిడెంట్ వేముల సత్యనారాయణ, సెక్రటరి: బబ్బూరి చైతన్య 47వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మాటేటి రామారావు, సెక్రటరి నాలం గోపి 48వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: షాబాసు వెంకట రమణ, సెక్రటరి: ఆకుల సత్యనారాయణ

## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

- రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అను సంధానంలో సీఎం
- పాల్గొన్న ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,
- సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



**బోనకల్,జూన్ 16,(ప్రజా జ్యోతి):** తెలంగాణరాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్నిరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.బోనకల్ మండల పరిధిలో ముష్టికుంట్ల,చిన్నబీరవల్లి క్లస్టర్ రైతు వేదికల నందు ఈ వీడియో కాన్ఫరెన్స్ ను అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి కొంతమంది రైతుల నుంచి వ్యవసాయ పంటల సాగు వివరాలు,వరి పంట బోనస్ వివరాలు, రుణమాఫీ పథకాల లబ్ధి గురించి తెలుసుకున్నారు,వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ముఖ్య శాస్త్రవేత్తల నుంచి రైతులకు పలు సూచనలు మరియు సలహాలు అందించుటకు ఉపయోగపడుతుందని అదేవిధంగా వ్యవసాయం లో నూతన సాంకేతిక పద్ధతులను మరియు మెలుకువలు శాస్త్రవేత్తల ద్వారా అందించడానికి సులువుగా ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రతి మంగళ వారం వివిధ ముఖ్య శాస్త్రవేత్తల ద్వారా వివిధ పంటలపై క్షేత్రస్థాయిలో రైతులకు పలు సాంకేతిక సలహాలు అందించడానికి ఒక ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు,బోనకల్ మండల పరిధిలో ఈ వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ (మధిర) కర్నాటి రామ కోటేశ్వరావు,సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ్ చంద్ర,మండల వ్యవసాయ అధికారి (బోనకల్) పసునూరి వినయ్ కుమార్, తహసీల్దార్ యమ్.ర మాదేవి,ఎంపీడీవో ఆర్.రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత,పండగ అనూష,మరీదు త్రివేణి,నాగినేని నాగ సాయి,గోగుల హరికృష్ణ,షేక్ హుస్సేన్ సాహెబ్, మండల కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుంట రామక్రిష్ణ,డీసీసీబీ డైరెక్టర్ ప్రసాద్, సహకార సంఘం చైర్మన్(బ్రాహ్మణ పల్లి) ఏనుగు నాగేశ్వరరావు,బీపీ నాయక్,షేక్ జానీ,ప్రజా ప్రతి నిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలి

- ఇంగ్లీష్ మీడియం తో పాటు సౌకర్యాలు కల్పించాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**పాలేరు జూన్ 16 ప్రజా జ్యోతి :** గిరిజన తండాలో ఉన్న ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఇంగ్లీష్ విద్యతో పాటు కనీస సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలో లాల్ సింగ్ తండా ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు, విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కావాలంటే కనీస సౌకర్యాలు టీచర్ పోస్టులు తాగునీటి సౌకర్యం మౌలిక ఏమైనా సౌకర్యాలు కల్పిస్తే అభివృద్ధి అవుతాయని ఆయన తెలిపారు, ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి పేద విద్యార్థులకు విద్యను అందించడానికి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు, ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, ఇంగ్లీష్ టీచర్లతో పాటు పిటి పోస్టులు కావాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు, మౌలికమైన సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం చాలా చూపాలని తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రామచంద్ర, సిద్ధూ, బాదావత్ సైదులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్లూరు దాతల సహకారం మరువలేనిది : డి ఎం రాజ్యలక్ష్మి

- గురు పౌర్ణమికి అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సుఏర్పాటు
- ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తున్న సత్తుపల్లి డిపో
- డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కృషి అభినందనీయం
- ఏఎంసి చైర్మన్ భాగం నీరజా నీరజ ప్రభాకర్ చౌదరి



**కల్లూరు జూన్ 16(ప్రజా జ్యోతి):** కల్లూరులో నూతన బస్టాండ్ నందు గత నాలుగు సంవత్సరాలుగా వేసవికాలం పురస్కరించుకొని ప్రయాణికులకు మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం జరిగిందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. 90 రోజులు కాలం పూర్తి కావడంతో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపాలిటీ ఈవో నాగేశ్వరావు తో కలిసి ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఉచిత మజ్జిగ పంపిణీ లో కల్లూరు మండల ప్రజలు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఆర్టీసీ పలు విధమైన స్కీములను ప్రయాణికులకు అందించడం జరుగుతుందని ఈ నెల 27న మద్ది,ద్రాక్షారామం, ద్వారకా తిరుమల,వాడపల్లి, పెనుగొండ దేవాలయాలకు ఒకరోజు ట్రిప్ కేవలం 1000 రూపాయలతో బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా వచ్చేనెల ఎనిమిదో తేదీన అరుణాచలం కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆదరించాలని ఇదే సహకారం నిరంతరం కొనసాగింప చేయాలని అన్నారు.ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో ముందున్న సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కృషి అభినందనీయమని అన్నారు. మంచి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈవో నాగేశ్వరరావుతో పాటు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, అన్నంరాజు,భాగం ప్రభాకర్ చౌదరి,లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలవాది నగేష్, గంగుల నారాయణరావు,నోటి కృష్ణారెడ్డి,వేము దినాకర్, శివకుమార్,దామాల సురేష్ బాబు,బొల్లం రామారావు,నెంబర్ వెంకట్ ,పొన్నూరు వెంకటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దాసరి దివాకర్ రెడ్డి సేవలు అమోఘం: ఎంఈఓ

- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సత్తుపల్లి, జూన్16(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో గల యుపిఎస్ పాఠశాల నందు డాక్టర్ దాసరి దివాకర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ ,కంబాక్స్ లను ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా గుడిపాడు దుర్గారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు దుర్గా మెడికల్స్ గుడిపూడి గాంధీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కోసం ప్లేట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు ప్రోత్సహించేందుకు పెద్దల సహకారం అమోఘమైనదని, నిరుపేద విద్యార్థులకు వారి సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని, పాఠశాలకు వారి సహాయ సహకారాలు కచ్చితంగా అవసరమని తెలియజేశారు. ఇలాంటి సేవలు విద్యార్థులు ఉపయోగించుకొని,మంచిగా చదవాలని, దాతలకు అభినంద నలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నవీన్, సత్యవతి,సంధ్యారాణి, సృజన, వినీత, కుమారి, నరసింహారావు,మౌనిక, మధుసూదన్,రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగనవాడి పిల్లలకి బ్యాగులు పుస్తకాలు పంపిణీ

- పంపిణీ చేసిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్








**కల్లూరు జూన్ 16(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు గల నాలుగు అంగనవాడి సెంటర్ లోని చిన్నారులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, పలకలు మొదలగు విద్యకు అవసరమయ్యే సామాగ్రిని అదే గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ఔదార్యంతో పంపిణీ చేయడం జరిగింది. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు, పోట్రు ప్రవీణ్ కుటుంబ సభ్యులు పాల్గొని పిల్లలకు బ్యాగులు పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు, అంగన్వాడీ టీచర్లు కోరగా వారి అభ్యర్థన మేరకు ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ దాతృత్వంతో పిల్లలకి విద్యాసామాగ్రిలను అందించడం జరిగిందని అన్నారు. అమ్మఒడి తరవాత పిల్లలు మానసిక వికాసం, విద్యాభ్యాసంతో ప్రపంచాన్ని పరిచయం చేసుకోగలిగేది అంగన్వాడి కేంద్రాలేనని అక్కడి నుంచే పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేయాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. మంచైనా చెడైనా త్వరగా అర్థం చేసుకొని అవలంబించే మనస్తత్వం చిన్నపిల్లల్లో ఉంటుందని అన్నారు. కావున పిల్లల తల్లి దండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి సెంటర్లకు పంపించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సూపర్ వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు పోట్రు విజయలక్ష్మి, మునగా ఆదిలక్ష్మి, కారుమంచి యశోద, కోట సుమలత ఆధ్వర్యంలో సుమారు పది మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ యస్ కే సైదులు, ట్రస్టు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం తో దళితులకు న్యాయం జరగాలి

- ఏండ్ల తరబడి ఆక్రమణలో దళితుల భూదాన్ భూములు
- క్రయవిక్రయాలు జరపకూడని భూదాన భూములు, భూ స్వాములు క్రయం పేరుతో రికార్డులలో నమోదు చేయించుకోవడం గమనార్హం
- భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూమిలేని నిరుపేదలకు భూమి చెందే విధంగా, ఆచార్య వినోబాభావే ద్వారా దళితులకు పంచిన భూమి ఏండ్లుగా ఆక్రమణకు గురై ఉందని, దరఖాస్తులు పరిశీలించి భూ భారతి చట్టంతో అర్హత కలిగిన దళితులకు న్యాయం చేయాలని కొరకొప్పుల రాంబాబు, సీతారాములు, శ్రీను అధికారులను వేడుకున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా, ఏనుకూరు మండల పరిధిలోని మేడిపల్లి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యల సత్వర పరిష్కారంకొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. 1950లో ఆచార్య వినోబాభావే భూమిలేని నిరుపేదలకు భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూములను పంచి ఇచ్చారు. అందులో భాగంగా ఏన్కూర్ లోని దళితులకు మేడేపల్లి సర్వే నెంబర్ 76 లో గల 9.20 ఎకరాల మెట్ట భూమిని పంచి ఇచ్చారు. అట్టి భూమి ఎన్నో ఏండ్లుగా ఆక్రమణకు గురై ఎన్నిసార్లు అధికారులకు దరఖాస్తులు చేసిన ఫలితం దక్కలేదన్నారు. అట్టి భూమిని భూస్వాములు క్రయం పొందినట్టు నాటి కొందరి అధికారుల చొరవతో రికార్డులలో అక్రమ పద్ధతిలో ఎక్కించుకొని అనుభవిస్తున్నారని ఆరోపించారు. భూ భారతి చట్టంతోనైనా దళితుల భూ సమస్య పరిష్కారం కావాలని వారు కోరారు.

## పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

- యువ నాయకులు తుమ్మల యుగంధర్





**రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి:** రఘునాథ పాలెం మండల పరిధిలోని శివాయి గూడెం గ్రామం లో నాయకులు భూక్యా బాలాజీ ఆధ్వ ర్యంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు పుస్తకాలు, బ్యాగ్ పంపిణీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, చేతుల మీదుగా పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి డాక్టర్ తుమ్మల యుగంధర్, మాట్లాడారు స్కూల్ లో ఉన్న పలు సమస్యలు వివరించగా వీటిని తక్షణమే పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సేవా దల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ ఆశ్రి ఫ్, కుక్కల మహేష్, బానోత్ జ్యోత్స్న, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మిస్ట్ లో ముగిసిన హేమోటెక్ సింగపూర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో హెమోటెక్ సింగపూర్ కంపెనీ తో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రాం సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమం జూన్ 9న ప్రారంభమై కంపెనీ ట్రైనర్ హరితమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న సిఎస్సి, ఏఐఎంఎల్ విద్యార్థులకు ఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు పైథాన్, ఏఐ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ లో చాలా తక్కువ సమయంలో అత్యంత నైపుణ్యంతో కూడిన ప్రాజెక్టుల రూపకల్పన నేర్పించామనిఅన్నారు. విద్యార్థులకు ఐటి, సాఫ్ట్వేర్ ఇండస్ట్రియల్ కోర్సులకు సమాంతరంగా నేర్పించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సంపాదించుకునే అవకాశం ఉంది అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రాములు పెట్టడం వల్ల విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటారని, టెక్నికల్ గా ఉండేందుకు అవకాశం ఉంటుందని, భవిష్యత్తులో స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కంపెనీ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఏ బి శ్రీనివాసరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ఎం వి రామచంద్రారావు, సిఎస్సి విభాగాధిపతి మారేశ్వరరావు, వర్క్ షాప్ కన్వీనర్ రాజా జాకబ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు మద్దతుగా రఘునాధపాలెం మండలం బీఆర్ఎస్ నేతలు




**రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి :** ఈ-పార్ములా కేసులో విచారణకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల నాయకులు బీఆర్ఎస్ నేతలు భారీగా కదిలివచ్చారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ కి చేరుకొని కేటీఆర్ కు సంఘీభావం తెలిపారు. కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శునకాందాన్ని పొందుతూ బిఆర్ఎస్, శ్రేణులు జైళ్ళు కు పంపటానికి కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం. అని ఏసీబీ విచారణకు వెళుతున్నందుకు నిరసనగా రామారావు మద్దతుగా ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల నాయకులు మాజీ మంత్రి వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్, తో కలసి హైదారాబాద్ తెలంగాణ భవన్ లో కేటీఆర్ మద్దతు తెలపటం జరిగినది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరు నాయక్, మండల వైస్ మాజీ ఎంపీపీ గుత్తా రవి, ఆత్మా కమిటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు మధంశెట్టి హరిప్రసాద్, మర్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొంటె ముక్కుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు మెంటెం రామరావు, చెరుకూరి ప్రదీప్, మండల రైతు మాజీ కన్వినర్ దొంతు సత్య నారాయణ, పాల్గొనటం జరిగినది.